http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 11 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ఆ భూములు తెలంగాణ ప్రభుత్వానికి

# బదలాయించాలి



- రాజ్‌నాథ్‌సింగ్‌కు రేవంత్ వినతి
- గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలి
- మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ' నిర్మాణాన్ని
- జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుంది
- గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తాం

**దిల్లీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన భేటీ అయ్యారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలిపారు.

**చాకలి ఐలమ్మకు రేవంత్ నివాళి**

అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ - మిగతా3లో



### మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం

- పొరుగు దేశాల్లో పరిస్థితి చూడండి
- కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి
- ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా..
- దేశాన్ని వీడి భారత్‌లో తలదాచుకుంటున్నారు.
- ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు

## మరో మూడు రోజులు

# వానలే వానలు

- హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం
- తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం
- హైదరాబాద్‌లో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి కొన్ని చోట్ల కుండపోత వర్షం
- సెప్టెంబర్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు కావడంతో పాటు.. వర్షపాతం కూడా ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు

**హైదరాబాద్**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో ఈ రోజు అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని - మిగతా3లో



## జేఈఈ అడ్వాన్స్‌డ్ లేకుండానే.. ఐఐటీలో అడ్మిషన్!

- ప్రతి విద్యార్థి ఐఐటీలో అడ్మిషన్ పొందడం కోసం ప్రయత్నాలు
- జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ లేకుండానే ఐదుగురికి విద్యార్థులకు కాన్పూర్ ఐఐటీలో ప్రవేశం లభించినట్టు ఇండియా టుడే వెల్లడి
- ఎంపికైన విద్యార్థులలో ఇద్దరు ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరంకు చెందినవారు.



## పోటీ పరీక్షల విషయంలో గత ప్రభుత్వ వైఖరినే

# కాంగ్రెస్ కొనసాగిస్తోంది

- రాష్ట్ర ప్రభుత్వం వైఖరి లక్షలాది మంది విద్యార్థుల పాలిట శాపంగా మారింది
- టీజీపీఎస్సీ వ్యవస్థలో ఉన్న లోపాలు బయటకు వచ్చాయి
- నోటిఫికేషన్ విడుదల నుంచి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం వరకు టీజీపీఎస్సీ చాలా లోపాలతో కూడిన విధానాలను అవలంబించింది
- తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్**

గ్రూప్ – 1 పరీక్ష పత్రాలు రీవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి లక్షలాది మంది విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. టీజీపీఎస్సీ వ్యవస్థలో ఉన్న లోపాలు బయటకు వచ్చాయని చెప్పారు. నోటిఫికేషన్ విడుదల నుంచి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం వరకు టీజీపీఎస్సీ చాలా లోపాలతో - మిగతా3లో




### దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే
- ఈక్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది
- బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే

## దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం...

# పేదలకు అందిస్తాం

- పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారు
- రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడం
- చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయి
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుంది



**నల్గొండ**

కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ– కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు - మిగతా3లో



### ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు

- సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు.
- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.
- మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా

## దిగొస్తున్న

# అమెరికా

- రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి, వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రభుత్వం భారతదేశంతో చర్చలు
- చైనాకు భారతదేశాన్ని కోల్పోయానని కామెంట్ చేసిన కొన్ని రోజులకే భారత్ తో ట్రేడ్ డీల్ కోసం చూస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ సోషల్ లో ఒక పోస్ట్
- "చాలా మంచి స్నేహితుడు అయిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో త్వరలో మాట్లాడటానికి ఎదురు చూస్తున్నాను
- ఈ చర్చలు రెండు దేశాలు కోరుకున్న ఫలితాన్ని ఇస్తాయనే నమ్మకం ఉందన్నారు.



**న్యూఢిల్లీ**

భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలుచేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి, వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రభుత్వం- మిగతా3లో



### ట్రంప్ టారిఫ్‌ల వేళ.. భారత్-రష్యా 'ఎక్సర్‌సైజ్ జాపడ్'

- 16 వరకు భారత్-రష్యా బలగాలు ఆపరేషన్ జాపడ్ పేరిట సంయుక్తంగా సైనిక విన్యాసాలు
- సంప్రదాయ యుద్ధరీతులు, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సరికొత్త వ్యూహాలను మార్చిడి చేసుకుంటాయని భారత రక్షణశాఖ వెల్లడి

# జేఈఈ అడ్వాన్స్‌డ్ లేకుండానే.. ఐఐటీలో అడ్మిషన్!



ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడుతుంటారు. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీలో సీటు సంపాదించాలని విద్యార్థులు కోరుకుంటారు. ఇంజనీరింగ్ చేయాలనుకునే దాదాపు ప్రతి విద్యార్థి ఐఐటీలో అడ్మిషన్ పొందడం కోసం ప్రయత్నాలు చేస్తుంటారు. ఐఐటీలో సీటు రావాలంటే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ మార్కులు సాధించాల్సి ఉంటుంది. అయితే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ పరీక్షలు రాయకుండానే ఐదుగురు విద్యార్థులు ఐఐటీ అడ్మిషన్ సాధించారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ లేకుండానే ఐదుగురికి విద్యార్థులకు కాన్పూర్ ఐఐటీలో ప్రవేశం లభించినట్టు ఇండియా టుడే వెల్లడించింది. బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (బీఎస్), బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బీటెక్)లో ఈ ఐదుగురు సీట్లు దక్కించుకున్నారని తెలిపింది. ఒలింపియాడ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా వీరిని 2025- 26 సెషన్‌కి ఎంపిక చేసినట్టు పేర్కొంది. ఐదుగురు విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్‌లో సీఎస్ఈ ఎంచుకున్నారు. వీరికి సంబంధించిన వ్యక్తిగత వివరాలను కాన్పూర్ ఐఐటీ వెల్లడి చేయలేదు. ఎంపికైన విద్యార్థులలో ఇద్దరు ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరంకు చెందినవారు. మిగతా ముగ్గురు విద్యార్థులు ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరం నుంచి వచ్చారు. ఒలింపియాడ్‌లో సాధించిన విజయాలు, శిక్షణా శిబిరాలకు హాజరు వంటి అంశాలతో పాటు జేఈఈ అడ్వాన్స్‌డ్స్‌కు సమాన స్థాయి ప్రమాణాలతో వీరిని పరీక్షించారు. ప్రవేశ నిబంధనలకు అనుగుణంగానే వీరికి సీట్లు కేటాయించారు.

**రెగ్యులర్ విద్యార్థుల్లానే..**

ఒలింపియాడ్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు నేరుగా రెగ్యులర్ కోర్సులో చేరతారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులతో కలిసి చదువుతారని అధికారులు వెల్లడించారు. వీరికి ప్రత్యేకంగా విద్యా సహాయం చేయడం అంటూ ఏమీ ఉండదని స్పష్టం చేశారు. అయితే ఒలింపియాడ్ ఎంట్రన్స్.. ఎంపిక చేసిన కొన్ని కోర్సులకు మాత్రమే పరిమితమని తెలిపారు.

**ఒలింపియాడ్ ఎంట్రన్స్ ఈ 5 కోర్సులకు మాత్రమే.**

1. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్
2. మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్
3. ఎకనామిక్ సైన్సెస్
4. బయోలాజికల్ సైన్సెస్ అండ్ బయో ఇంజనీరింగ్
5. కెమిస్ట్రీ

**ఎంపిక ఇలా?**

ఒలింపియాడ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను రాత పరీక్షకు ఎంపిక చేస్తుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ సిలబస్ ప్రకారమే వీరికి రాత పరీక్ష పెడతారు. వీటి ఫలితాలు ఆధారంగా కేంద్ర అడ్మిషన్ల కమిటీ ప్రవేశానికి ఎంపిక చేస్తుంది. మొత్తం ఈ ప్రక్రియ అంతా జేఈఈ అడ్వాన్స్‌డ్స్‌లో అర్హత సాధించిన వారికి సరి సమానంగా ఉంటుందని కాన్పూర్ ఐఐటీ తెలిపింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ విజేతలతో సమానమైన ప్రతిభ ఉన్న ఒలింపియాడ్ విజేతలకు ఐఐటీలో ప్రవేశానికి ప్రత్యామ్నాయ మార్గంగా దీన్ని చెప్పుకోవచ్చు. కాబట్టి తల్లిదండ్రులు ఇక నుంచి ఒలింపియాడ్స్‌పైనా ఫోకస్ చేయాల్సి ఉంటుంది.

**సీఎస్ఈవైపే మొగ్గు**

2025 జాయింట్ ఇంప్లిమెంటేషన్ కమిటీ (జేఐసీ) నివేదిక ప్రకారం 27,285 మంది అభ్యర్థులు తమ ప్రాధాన్యత జాబితాలో ఐఐటి కాన్పూర్‌లో సీఎస్ఈని ఎంచుకున్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 23,254 ప్రాధాన్యతలతో రెండవ స్థానంలో ఉంది. మెకానికల్ ఇంజనీరింగ్ (20,261), సివిల్ ఇంజనీరింగ్ (15,846), కెమికల్ ఇంజనీరింగ్ విత్ పవర్ అండ్ ఆటోమేషన్ (15,758) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

# భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత



**న్యూఢిల్లీ :** పొరుగు దేశం నేపాల్‌లో నెలకొన్న తీవ్ర రాజకీయ సంక్షోభం ప్రభావం భారత్‌పై పడింది. అవినీతి, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యువత చేపట్టిన హింసాత్మక నిరసనలతో ఆ దేశం అట్టుడుకుతోంది. ప్రజాందోళనల ధాటికి ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారత్ తన సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది.నేపాల్‌లో అశాంతి పెరిగిపోవడంతో ఆ ప్రభావం మన దేశంపై పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. సుమారు 1,751 కిలోమీటర్ల పొడవైన భారత్-నేపాల్ సరిహద్దు వెంబడి హై అలర్ట్ ప్రకటించింది. సరిహద్దు భద్రతా దళమైన సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)తో పాటు ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల పోలీసులు గస్తీని ముమ్మరం చేశారు. “నేపాల్‌లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరిహద్దులో అప్రమత్తత ప్రకటించాం. ఎస్ఎస్‌బీ బృందాలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి” అని ఓ ఉన్నతాధికారి ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు.భద్రతా చర్యల్లో భాగంగా సరిహద్దుల్లో రాకపోకలపై కఠిన ఆంక్షలు విధించారు. ఉత్తర ప్రదేశ్‌లోని గౌరీఫాంటా సరిహద్దు వద్ద నేపాల్ పౌరులను భారత్‌లోకి అనుమతించడం లేదు. అదేవిధంగా, నేపాల్ కూడా భారత పౌరులను తమ దేశంలోకి రానివ్వడం లేదు. అయితే, తమ తమ దేశాలకు తిరిగి వెళ్లే పౌరులకు మాత్రం మినహాయింపు ఇస్తున్నారు. ఈ ఆంక్షల వల్ల పశ్చిమ బెంగాల్‌లోని పానీటంకీ వంటి ప్రాంతాల్లో వందలాది సరుకు రవాణా ట్రక్కులు నిలిచిపోయి వాణిజ్యం స్తంభించింది. భారత విదేశాంగ శాఖ మంగళవారం ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. నేపాల్‌లో ఉన్న భారత పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.

**నేపాల్‌లో అసలేం జరిగింది?**


నిరుద్యోగం, రాజకీయ అస్థిరత, అవినీతి వంటి సమస్యలతో విసిగిపోయిన నేపాల్ యువత, ప్రభుత్వం సోషల్ మీడియాపై నిషేధం విధించడంతో ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చింది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారి, జరిగిన ఘర్షణల్లో 19 మంది పౌరులు, ముగ్గురు పోలీసులు మరణించారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. ప్రధాని ఓలీ రాజీనామా చేసినప్పటికీ శాంతించకపోవడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బుధవారం సైన్యం రంగంలోకి దిగి దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. దీంతో ఖాట్మండు సహా ప్రధాన నగరాలన్నీ నిర్మానుష్యంగా మారాయి.

## ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు..



**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ట్రంప్ టారిఫ్‌ల వేళ.. భారత్-రష్యా ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’



ఇంటర్నెట్‌డెస్క్: తాను బెదిరించినా పట్టించుకోకుండా రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే కానీ, భారత్ మాత్రం రష్యాతో ఉన్న తన చిరకాల స్నేహాన్ని కొనసాగిస్తోంది. ఈ తరుణంలో రెండు దేశాలు ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ను నిర్వహిస్తున్నాయి. ఈ రోజు (సెప్టెంబర్ 10) నుంచి 16 వరకు భారత్-రష్యా బలగాలు ఆపరేషన్ జాపడ్ పేరిట సంయుక్తంగా సైనిక విన్యాసాల్లో పాల్గొంటాయి. సంప్రదాయ యుద్ధరీతులు, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సరికొత్త వ్యూహాలను మార్పిడి చేసుకుంటాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. ఇందుకోసం భారత సైన్యానికి చెందిన 65 మందితో కూడిన బృందం మంగళవారం రష్యాకు వెళ్లింది. నిజ్నీ నగరంలోని ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతాయని తెలిపింది. వీటివల్ల ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలు బలోపేతం అవుతాయని, స్నేహబంధం మరింత పటిష్టంగా మారుతుందని పేర్కొంది. పరస్పర సహకారం, విశ్వాసం మెరుగుపడుతుందని వెల్లడించింది. ఇప్పటికే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపై అసహనంగా ఉన్న ట్రంప్.. తన సహాయకుడు పీటర్ నవారోతో భారత్ గురించి ఇష్టారీతిగా మాట్లాడిస్తున్నారు. నవారో వ్యాఖ్యలను ఇప్పటికే ఖండించిన భారత్.. తన ప్రయోజనాలను కాపాడుకునే దిశగానే అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఎస్‌సీఓ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ సమావేశమయ్యారు. ఇద్దరూ కలిసి కారులో ప్రయాణించి, తమ ఆలోచనలను పంచుకున్నారు. వీరిద్దరు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి ఒకే వేదికపై కనిపించారు. ఇది ట్రంప్ అక్కసుకు కారణమైంది. దాంతో ఐరోపా దేశాలు కూడా భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని సూచించారు. మిత్రదేశాలను కట్టడి చేసి.. రష్యాపై ఒత్తిడి తెస్తేనే ఉక్రెయిన్‌లో త్వరగా శాంతి నెలకొంటుందని ఒక అసంబద్ధ ప్రచారానికి తెరతీసిన ట్రంప్.. ఇప్పుడు ఐరోపాను కూడా తోడు తెచ్చుకుంటున్నారు. ఈ ఒత్తిడికి తలొగ్గని భారత్.. రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. అందుకు తాజా పరిణామం ఓ నిదర్శనం.

## సంజయ్ ఆస్తి కోసం కోర్టుకు పిల్లలు

**ముంబై :** దివంగత పారిశ్రామికవేత్త సంజయ్ కపూర్ కి చెందిన సుమారు రూ.30,000 కోట్ల ఆస్తి వివాదం తీవ్రరూపం దాల్చింది. తన ఆస్తి మొత్తం భార్య ప్రియా కపూర్‌కే చెందేలా సంజయ్ కపూర్ రాశారంటూ బయటపడిన వీలునామాను ఆయన మొదటి భార్య, నటి కరిష్మా కపూర్ పిల్లలు కోర్టులో సవాలు చేశారు. ఆ వీలునామా నకిలీదని, దానిని సృష్టించారని వారు ఆరోపించారు. ఈ మేరకు తమ తల్లి ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.సంజయ్ కపూర్ ఆస్తిలో తమకు ఐదో వంతు చొప్పున వాటా ఇప్పించాలని కుమార్తె సమైరా, మైనర్ అయిన కుమారుడు కియాన్ కోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిల్లల తరఫున న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ వాదనలు వినిపిస్తూ, “సంజయ్ కపూర్ మరణించిన ఏడు వారాల వరకు ఎలాంటి వీలునామా లేదని ప్రియా కపూర్ చెప్పారు. కానీ జూలై 30న జరిగిన కుటుంబ సమావేశంలో ఉన్నట్టుండి ఓ వీలునామాను బయటపెట్టారు. రిజిస్టర్ కూడా కాని ఈ వీలునామా నకిలీది” అని ఆరోపించారు.ఈ ఆరోపణలను ప్రియా కపూర్ తరఫు న్యాయవాది రాజీవ్ నాయర్ తీవ్రంగా ఖండించారు. “ఈ దావాకు విచారణ అర్హతే లేదు. ప్రియా కపూర్ చట్టబద్ధమైన భార్య. విడాకుల కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లిన వారికి ఇప్పుడు ప్రేమ, అభిమానం గుర్తుకొచ్చాయా? భర్త చనిపోయి బాధలో ఉన్న వితంతువుపై ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదు” అని ఆయన వాదించారు. అంతేకాకుండా, ఆర్కే ఫ్యామిలీ ట్రస్ట్ కింద పిల్లలకు ఇప్పటికే రూ.1,900 కోట్ల విలువైన ఆస్తులు అందాయని కోర్టుకు తెలిపారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, వీలునామా కాపీని పిల్లలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. ప్రియా కపూర్‌కు నోటీసులు జారీ చేస్తూ, రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సంజయ్ కపూర్ మరణించిన జూన్ 12 నాటికి ఆయన పేరు మీద ఉన్న చర, స్థిరాస్తుల పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది.గత జూన్ 12న ఇంగ్లండ్‌లో పోలో ఆడుతుండగా సంజయ్ కపూర్ కుప్పకూలి మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణానంతరం మొదలైన ఈ ఆస్తి వివాదం ఇప్పుడు కోర్టుకు చేరడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం



**ఇంటర్నెట్ డెస్క్:** నేపాల్‌లో యువత నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో అక్కడ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా.. దేశాన్ని వీడి భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈ పరిణామాల నడుమ ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను ఉటంకిస్తూ.. మన రాజ్యాంగం పట్ల గర్వపడుతున్నట్లు పేర్కొంది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్. చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. ఈక్రమంలోనే రాజ్యాంగాన్ని ప్రస్తావించిన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్.. ప్రజాప్రాముఖ్యం కలిగిన లేదా ప్రజలను ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై సుప్రీం కోర్టు సలహా కోరే హక్కు రాష్ట్రపతికి ఉందన్నారు. “మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం. పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్‌లో పరిస్థితి గమనించండి” అని వ్యాఖ్యానించారు. “అవును.. బంగ్లాదేశ్‌లోనూ” అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందించారు. బిల్లులను నెల రోజులకు పైగా రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆమోదించిన అన్ని బిల్లుల్లో 90 శాతం బిల్లులకు గవర్నర్ నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా కేవలం 20 బిల్లులు మాత్రమే రిజర్వ్‌లో ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు

## దేశవ్యాప్తంగా ‘ఎస్ఐఆర్’కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ




**ఇంటర్నెట్‌డెస్క్:** బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది. అందులోభాగంగా బుధవారం రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో సమావేశం జరపనుంది. ఈ సమావేశంలో ఎస్ఐఆర్‌పై సీనియర్ అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఈ విధానం అమలు విషయాలను ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి పంచుకోనున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఈవోలతో ఇది మూడో సమావేశం. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి.

అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. ఇలాంటి సర్వేను 20ఏళ్ల క్రితం చివరిసారిగా చేశారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛందసంస్థ సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. అక్కడ ఈసీ చర్యను ధర్మాసనం సమర్థించింది. రాజ్యాంగం ప్రకారమే ఇది జరుగుతుందని పేర్కొంది.

# దిగొస్తున్న అమెరికా

-మొదటిపేజీ తరువాయి

భారతదేశంతో చర్చలు కొనసాగిస్తోందని తెలిపారు. చైనాకు భారతదేశాన్ని కోల్పోయానని కామెంట్ చేసిన కొన్ని రోజులకే భారత్ తో ట్రేడ్ డీల్ కోసం చూస్తున్నట్లు ట్రంప్ ప్రకటన చేశారు. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ సోషల్ లో ఒక పోస్ట్ చేశారు. "చాలా మంచి స్నేహితుడు అయిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో త్వరలో మాట్లాడటానికి ఎదురు చూస్తున్నాను. ఈ చర్చలు రెండు దేశాలు కోరుకున్న ఫలితాన్ని ఇస్తాయనే నమ్మకం ఉందన్నారు. "భారతదేశం, అమెరికా దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి చర్చలు కొనసాగుతాయని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపు లభిస్తుంది" అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ లు చైనాలోని టియాంజిన్ లోని ఎస్సీఓ సమ్మిట్ లో ఇటీవల సమావేశం అయ్యారు. భారతదేశం, రష్యా దేశాలను చైనాకు కోల్పోతున్నామని ట్రంప్ ఆ సమయంలో అన్నారు. చైనాలో జరిగిన సమ్మిట్ లో ముగ్గురు నేతలు కలిసి దిగిన ఫోటోను కూడా ట్రంప్ షేర్ చేశారు.అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ, భారత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. ఇదే సమయంలో జీఎస్టీ స్లాబ్స్ సైతం తగ్గిస్తున్నట్లు ప్రకటించడం అమెరికా బిగ్ షాకిచ్చినట్లు అయింది. దాంతో ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నారు. ప్రధాని మోదీని "గొప్ప ప్రధాన మంత్రి" అని సంబోధించారు. తాము ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ ట్రంప్ మనోభావాలను గౌరవిస్తున్నాం. ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. గత వారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా వస్తువులపై సున్నా శాతం సుంకాలు తగ్గించడానికి భారతదేశం ప్రతిపాదించిందని అన్నారు. అయితే, ఈ ప్రతిపాదన ఆలస్యమైందని, ఈ చర్యను చాలా సంవత్సరాల క్రితమే తీసుకోవాల్సిందన్నారు. భారతదేశ వాణిజ్య విధానాలను, రష్యాతో ఇంధన సంబంధాలను ట్రంప్ పలుమార్లు విమర్శించారు.నెలల తరబడి భారత్ మీద విషం చిమ్ముతున్న అమెరికా అధ్యక్షుడు భారత్ తో చర్చలకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. భారత్, అమెరికా ప్రతినిధులు చర్చించి వాణిజ్య ఒప్పందం చేసుకుంటారని శుభవార్త చెప్పారు. అయితే రష్యా నుంచి ముడి చమురును భారత్ కొనసాగించడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదు. అందుకే 25 శాతం అదనపు సుంకాలు భారత్ మీద విధించడం తెలిసిందే. భారత ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ ఇటీవల మాట్లాడుతూ.. ఈ సుంకాలు ఈ ఏడాది భారతదేశ జిడిపిలో 0.5 శాతం తగ్గించవచ్చని అన్నారు. యుఎస్ సెన్సెస్ బ్యూరో డేటా ప్రకారం, 2024 లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్యం విలువ 129 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో వాషింగ్టన్ 45.8 బిలియన్ డాలర్ల లోటును నమోదు చేసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధిస్తానని ఏప్రిల్ నెలలో ప్రకటించారు. మొదట టారిఫ్ ప్రకటించి తరువాత దాని మీద వెనక్కి తగ్గాడు. మూడు నెలలు విరామం ఇస్తున్నానని, అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకోవాలని పలు దేశాలకు సూచించారు. ఈ క్రమంలో ఆగస్టు 1 నుంచి భారత్ మీద పలు రంగాలపై 25 శాతం సుంకాలు విధించారు ట్రంప్. రష్యాతో ముడి చమురు కొనుగోలు ఆపని కారణంగా అదనంగా ఆగస్టు 27 నుంచి 25 శాతం టారిఫ్ విధించడంతో భారత్ మీద మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరడంతో పలు రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# కంటిలో నలుసులా రాజగోపాలరెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై కొంత కాలంగాధిక్కార స్వరం వినిపిస్తున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తనకు మంత్రి పదవి విషయంలో దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడంలేదన్న అభిప్రాయంతో ఉన్నారట ఈ హస్తం సీనియర్ నేత. దాంతో స్వరం పెంచుతున్నట్టు తెలుస్తోంది. ఆలస్యం అయినా ఫర్వాలేదు మంత్రి పదవి వస్తుందివేచి చూసే ఓపిక నాకుందని ఓవైపు అంటూనే సమయం, సందర్భం వచ్చినప్పుడు ఏ మాత్రం వదలకుండా రాష్ట్ర నాయకత్వంపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారాయన. ఈ క్రమంలోనే. తాజాగా రీజినల్ రింగ్ రోడ్డు భూ బాధితులతో సమావేశమైన రాజగోపాల్ రెడ్డి? ఆ సమావేశంలో చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. తన ధిక్కారాన్ని మరో రూపంలోకి మార్చి పోరుబాట ఎంచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. అధికార పార్టీలో ఉండి కూడాప్రభుత్వం మీద పోరాటం కోసం రూట్ మార్చి టాప్ గేర్ వేశారా అనే చర్చ జరుగుతోంది కాంగ్రెస్ పార్టీలో. ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగం భూ భాదితుల కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడబోనంటూ గతంలో తన రాజీనామా ఎపిసోడ్ని గుర్తు చేస్తున్నారాయన. వ్యక్తిగతంగా నాకు అన్యాయం జరిగినా ఫర్వాలేదుగానీ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు జరిగితే మాత్రం ఊరుకోను, ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోను, రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్



మార్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే.తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగే తాజా అలైన్మెంట్ను మునుగోడు ఎమ్మెల్యేగా ఎట్టి పరిస్థితుల్లో తాను ఒప్పుకునేది లేదని తేల్చిచెప్తున్నారు రాజగోపాల్రెడ్డి. అసలు మొత్తం దక్షిణభాగం అలైన్ మెంట్ని మార్చాల్సిందేనన్నది ఆయన లేటెస్ట్ డిమాండ్. అసలు ఎవరిని అడిగి దాన్ని ఆమోదించారని ప్రశ్నిస్తున్నారాయన. స్థానిక రైతుల అభిప్రాయం తీసుకోలేదని, కనీసం దక్షిణ భాగం ఎమ్మెల్యేలతోనైనా ప్రభుత్వ పెద్దలు మాట్లాడారా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు రాజగోపాల్రెడ్డి. వ్యవస్థను స్తంభింపజేస్తేనే అలైన్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దిగి వస్తుందని, రైతులకు న్యాయం జరుగుతుందని అనడం ద్వారా తన రూట్ ఏంటో చెప్పకనే చెబుతున్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన వ్యాఖ్యలు భూ బాధితుల్లో ఉత్సాహం నింపుతుండగాహస్తం పార్టీలో మాత్రం కొత్త పంచాయితీకి తెర లేస్తోందన్న అభిప్రాయం బలపడుతోంది. అధికార పార్టీలో ఉండికూడా రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్మెంట్కు వ్యతిరేకంగా, భూ బాధితులకు మద్దతుగా రాజగోపాల్ రెడ్డి అండగా నిలబడటం ఒక ఎత్తైతే ఆయన తీసుకున్న స్టాండ్ ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది రాజకీయవర్గాల్లో.ఇది ఒక్క మునుగోడు నియోజకవర్గంతోనే ఆగిపోదని అంటున్నారు అనేక చోట్ల అలైన్ మెంట్ లు మార్చాలని, పరిహారం పెంచాలనే డిమాండ్స్ ఉన్న క్రమంలో తాజాగా రాజగోపాల్ రెడ్డి దూకుడు ఇటు సొంత పార్టీకి ఇరకాటం కావడంతో పాటు అటు ప్రతిపక్షానికి అస్త్రం అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది కాంగ్రెస్ వర్గాల్లో. పైగా? ట్రిబులార్ భూ బాధితుల ప్రభుత్వాన్ని స్తంభింపచేయడానికి సిద్ధంగా ఉండాలి, ఎప్పుడు పిలుపునిచ్చినా వేల సంఖ్యలో తరలిరావాలంటూ ఆయన చేసిన కామెంట్స్ మరింత కాకరేపుతున్నాయి. భూ బాధితులతో రాజగోపాల్ రెడ్డి వరసగా మీటింగ్స్ పెడుతుండటంతో రాజు కంటే మొండోడు బలవంతుడన్న సామెతను గుర్తు చేసుకుంటున్నారు జిల్లా వాసులు. ఈ పరిస్థితుల్లో మునుగోడు ఎమ్మెల్యేని కాంగ్రెస్ పెద్దలు ఎలా డీల్ చేస్తారోనన్నది ఆసక్తికరంగా మారింది.

# హరీష్‌కు రాజకీయ మైలేజ్

**మెదక్ :** పద్దవాడు ఎప్పుడూ చెడ్డవాడు కాదు.. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి.. ఆ విషయం మరోసారి నిరూపితమైంది. బీఆర్ఎస్ కు నడిపించేది కేసీఆర్.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తండ్రిని, సోదరుడిని ఏమీ అనలేక మధ్యలో ఏ సంబంధం లేని హరీష్, సంతోష్ లను తన రాజకీయ చట్రంలో బంధించి బలి చేయాలనుకుంది కల్వకుంట్ల కవిత.. కానీ నీళ్లు ఏవో, పాలు ఏవో జనాలకు తెలుసు. అందుకే ఇప్పుడు జనాల్లో , సోషల్ మీడియాలో కవిత పలుచన అయిపోయింది.. హరీష్ రావుపై సానుభూతి పొంగిపొర్లుతోంది.బీఆర్ఎస్లో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు కొత్త దిశలోకి మళ్లుతున్నాయి. ముఖ్యంగా కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఊహించని మలుపు తిప్పాయి. హరీష్ రావుపై ఆమె చేసిన ఆరోపణలు బూమరాంగ్ అయి, ఆయనకే అనుకూలంగా మారిన తీరు గమనించదగ్గది.హరీష్ రావు రాష్ట్రంలోనే కాకుండా, తన నియోజకవర్గంలోనూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే 'ట్రబుల్ షూటర్'గా స్థిరమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. పంట నష్టాలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఏవైనా ఆయన ముందుండి పరిష్కరించే తీరు ప్రజల విశ్వాసాన్ని బలపరిచింది. అలాంటి నాయకుడిపై ఆరోపణలు వచ్చినా ప్రజలు వాటిని నమ్మలేకపోయారు. ఈ నమ్మకం ఇప్పుడు హరీష్‌కు అతి పెద్ద బలంగా మారింది.కవిత చేసిన ఆరోపణలు కొత్తవి కావు. ఇంతకుముందు కూడా ఇలాంటివే వినిపించాయి. అందువల్ల ప్రజల దృష్టిలో ఇవి కొత్త వెలుగులు చూపించలేదు. అసలైన ప్రజా సమస్యలతో సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో చేసిన వ్యాఖ్యలుగా ప్రజలు భావించడం వల్ల, అవి ప్రభావం చూపలేదు.ప్రజలు హరీష్ రావుకు సానుభూతి చూపడం వలన కవితకే నష్టం కలిగింది. "హరీష్ రావును ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?" అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఫలితంగా కవితపై నమ్మకం తగ్గిపోగా, ఆమె రాజకీయంగా రక్షణాత్మక స్థితిలోకి వెళ్లిపోయారు.కవిత వ్యాఖ్యల తర్వాత హరీష్ రావు మరింత ప్రజా మద్దతు పొందారు. ఆయన పట్ల ఇప్పటికే ఉన్న సానుకూల దృక్పథం మరింత బలపడింది. రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్టుగా, ఈ సానుభూతి భవిష్యత్తులో ఆయనకు మరింత రాజకీయ బలం చేకూర్చే అవకాశం ఉంది.కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రతికూల ఫలితాన్నే ఇచ్చాయి. హరీష్ రావు ఇమేజ్ దెబ్బతినకపోగా, ఆయనకు ప్రజల్లో మరింత ఆదరణ, సానుభూతి పెరిగింది. ఈ పరిణామం బీఆర్ఎస్లో అంతర్గత విభేదాలను స్పష్టంగా బయటపెట్టడమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## హరీష్ పొలిటికల్ శిఖరం

**మెదక్ :** హైదరాబాదులో, హైదరాబాద్ తర్వాత అంతటి పేరు ఉన్న వరంగల్లో టిమ్స్ లు కనిపిస్తున్నాయి. అవి కేవలం భవనాలు మాత్రమే కాదు.. సమస్త తెలంగాణ ఆరోగ్యానికి సంజీవనిలు. కార్పొరేట్ వైద్యం అనేది తెలియని పేదలకు మెండైన భరోసా ఇచ్చే ఆరోగ్య ఆలయాలు. వాస్తవానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఉంటే.. అవి ఇప్పటికే ప్రారంభమయ్యేవి.. తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పించేవి. ప్రభుత్వం మారింది. నాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎంతో గొప్ప ఆశయంతో సంకల్పించిన టిమ్స్ లు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. హరీష్ రావు సిద్దిపేట రూపురేఖలు మార్చారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణకు సరికొత్త దశ దిశ చూపించారు. ఆరోగ్యశాఖను తీసుకున్న తర్వాత అందులో సమూల మార్పులు తీసుకొచ్చారు. ప్రతి జిల్లాలోని ప్రధాన ఆసుపత్రికి సిటీ స్కాన్ వంటి యంత్రాలను సమకూర్చారు. అప్పట్లో సిటి స్కాన్ కోసం వెళ్లాలంటే ఎంజీఎం లేదా హైదరాబాద్ మాత్రమే దిక్కు. ఎక్కడో మారుమూల ఖమ్మం జిల్లాలో కూడా సిటీ స్కాన్ యంత్రాలను అదికూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయించిన ఘనత ముమ్మాటికి హరీష్ రావుది. టీ డయాగ్నస్టిక్స్ ఏర్పాటు హరీష్ రావు మానస పుత్రిక లాంటిది. దానిద్వారా మధుమేహం నుంచి మొదలు పెడితే థైరాయిడ్ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో ఫలితాలు చెబుతున్నారు. తద్వారా రోగులకు సత్వరంగా చికిత్స అంది.. మందులు కూడా లభిస్తున్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం హరీష్ రావు మీద కక్షతో టీ డయాగ్నస్టిక్స్ సేవలలో కూడా నిర్లక్ష్యం వహిస్తోంది. ఇటీవల వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రిలో సిటీ స్కాన్ యంత్రం పనిచేయలేదు. కనీసం దానికి మరమ్మతులు చేయించాలని కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం అత్యంత దారుణమని రోగులు వాపోతున్నారుహరీష్ రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎల్ వో సీ లు విపరీతంగా ఇచ్చేవారు. ప్రభుత్వం మీద భారం పడుతున్నప్పటికీ ఏ ఒక్క ప్రాణం కూడా పోకూడదని తన కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని దీని కోసమే ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో నిమ్స్ ఆస్పత్రిలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పేషంట్లకు పడకలు దొరికేవి. అర్ధరాత్రి ఏ సమయానికి ఫోన్ చేసినా సరే ఆయన సిబ్బంది అందుబాటులో ఉండేవాళ్లు. దగ్గరుండి బెడ్లు ఏర్పాటు చేయించి.. సత్వర చికిత్స అందించేవారు. ముఖ్యంగా కాలేయం ఇతర సంబంధ వ్యాధులతో బాధపడే వారి కోసం నిమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారంటే అది ముమ్మాటికి హరీష్ రావు చొరవనే. ఇక సీఎంఆర్ఎఫ్ విషయంలో అయితే హరీష్ రావు చరిత్ర సృష్టించారు అని చెప్పుకోవాలి. తన సిద్దిపేట నియోజకవర్గ మాత్రమే కాకుండా తెలంగాణలో అన్ని ప్రాంతాల వారికి కొన్ని సందర్భాల్లో తన పరిధి దాటి మరి సహాయం చేసేవారు. అందువల్లే ఆయనను దేవుడు అని కొనియాడుతుంటారు.. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండిలో స్వామి అనే వ్యక్తి కాలేయ సంబంధ వ్యాధితో మంచాన పడ్డాడు. ఆర్థికంగా కుటుంబం కూడా చితికిపోయింది. ఏం చేయాలో తెలియదు.. ఈ క్రమంలో తనకు తెలిసిన వారి ద్వారా ఆయన కార్యాలయాన్ని సంప్రదించారు. హరీష్ రావు వ్యక్తిగత కార్యదర్శి బీసగోని సిద్ధార్థ ఆ పేషంట్ వివరాలు తెలుసుకున్నారు. వెంటనే నిమ్స్ లోకి పంపించారు. దాదాపు అక్కడ 20 రోజుల పాటు అతడు చికిత్స పొందాడు. ఆ తర్వాత కోలుకున్నాడు. ఇప్పుడు స్వామి తన పనులు తాను చేసుకుంటున్నాడు. అంతేకాదు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నాడు. ఇలాంటివి చెప్పుకుంటూ పోతే ఆరోగ్య శాఖ మాజీ మంత్రి ఘనతలు కోకొల్లలు.రాజకీయ స్వార్థం కోసం.. ఇంకా ఇతర లక్ష్యాల కోసం కొంతమంది హరీష్ రావును విమర్శిస్తూ ఉండవచ్చు. పైశాచిక ఆనందం పొందుతూ ఉండవచ్చు. కానీ పార్టీతో సంబంధం లేకుండా.. వ్యక్తులతో సంబంధం లేకుండా హరీష్ రావును అభిమానిస్తారు. తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లిన సిద్దిపేట ప్రజల మాదిరిగానే ఆయనను ఆదరిస్తారు. ఒక నాయకుడు ఈ స్థాయికి వచ్చాడు అంటే కచ్చితంగా అతడు చేసిన మంచి పనులే దీనికి కారణం. ఇలాంటి పనులు హరీష్ రావు చాలా చేశారు. హార్డ్ వర్కింగ్ మినిస్టర్ గా పేరుపొందారు.. ఈ సువిశాల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మంత్రులయ్యారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. కానీ కొందరు మాత్రమే వాటికి వన్నె తీసుకొచ్చారు. అలాంటివారిలో హరీష్ రావు అగ్రస్థానంలో ఉంటారు. హరీష్ రావు ఒక వ్యక్తిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి.. ఒక వ్యవస్థగా తన పరిణామాన్ని అభివృద్ధి చేసుకున్నారు.

## ఆ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలి

-మొదటిపేజీ తరువాయి

వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తాం..

-మొదటిపేజీ తరువాయి

లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్లు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## పోటీ పరీక్షల విషయంలో గత ప్రభుత్వ వైఖరినే కాంగ్రెస్ కొనసాగిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

కూడిన విధానాలను అవలంబించిందని ఆరోపించారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఈ తీర్పు ద్వారా వారికి న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. గత భారత రాష్ట్ర సమితి హయాంలో పేపర్ లీకేజీ ఘటనలతో వేలాది మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అదే పరంపరను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు.

## మరో మూడు రోజులు వానలే వానలు

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరికలు జారీ చేసింది. తీరం వెంబడి గంటకు 40 -60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి. ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని, మరింత అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.తూర్పు దిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతుంది. మరోవైపు దక్షిణ ఒడిస్సా సమీపంలోని ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతంలో సగటు సముద్రమట్టం నుండి 4.5 కి.మీ ఎత్తులో చక్రవాక ఆవర్తనం కొనసాగుతుంది. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.రేపు ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక ఈ రోజు, రేపు తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

**హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం**

నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాసింది. అకస్మాత్తుగా భారీ వర్షం మొదలైంది. నగరంలో పలు చోట్ల వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్టలో వర్షం పడుతోంది. గచ్చిబౌలి, కొండాపూర్, షేక్‌పేటలో కుండపోత వర్షం కురిసింది. తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి కొన్ని చోట్ల కుండపోత వర్షం కురిసింది. సెప్టెంబర్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు కావడంతో పాటు.. వర్షపాతం కూడా ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు ఛాన్స్ ఉందని ఐఎండీ వెల్లడించింది. కామారెడ్డి, జనగామ, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీం అసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## బోధన్‌లో ఉగ్ర కలకలం.. వెలుగులోకి సంచలన విషయాలు

**నిజామాబాద్:** బోధన్‌లో ఉగ్రవాదుల కదలికలు కలకలం సృష్టించాయి. పట్టణంలో ఉగ్రవాది ఉంటున్నట్లు సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసులు దాడి చేసిన అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఉగ్రవాది పట్టణంలోని అనీసనగర్‌కు చెందిన డ్యానిష్ అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతడి నుంచి ఓ తుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. డ్యానిష్ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సమయంలో కీలక విషయాలు బయటపడ్డాయని పోలీసులు వెల్లడించారు. డ్యానిష్‌కు ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఝార?ండ్‌లోని రాంచిలో బాంబు బ్లాస్టింగ్‌కు కుట్రలు పన్నుతున్నట్లు పేర్కొన్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు బోధన్‌లోని పలు చోట్ల తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. మరింత సమాచారం కోసం అతడిని విచారించాల్సి ఉందని ఢిల్లీ నిఘా వర్గాలు స్పష్టం చేశాయి. అయితే.. బోధన్‌లో డ్యానిష్ ఒక్కడే ఉన్నడా..? డ్యానిష్ ఒక్కడే ఉంటే తనకి చేతికి తుపాకీ ఎలా వచ్చింది...? ఝార?ండ్‌లాగానే.. తెలంగాణలో కూడా ఏమైనా బాంబు బ్లాస్టింగ్ ప్లాన్ చేశాడా..? రాష్ట్రంలో డ్యానిష్ లాంటి ఉగ్రవాదులు ఇంకా ఉన్నారా..? అనే సందేహాలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయి.

## జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలి: కేటీఆర్

**హైదరాబాద్:** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. "ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలి" అని కేటీఆర్ అన్నారు.

## సంపాదకీయం

# జీవవైవిధ్యానికి పుట్టిల్లు భారత్

భారత దేశం ప్రకృతి ప్రసాదించిన అరణ్య సంపదతో, జీవవైవిధ్యంతో, వన్య ప్రాణులతో విశిష్టమైన దేశంగా పేరుపొందింది. మన దేశ భూభాగంలో పర్వతాలు, నదులు, పచ్చని చెట్లు, ఔషధ మూలికలు, జంతువులు, పక్షులు సహజంగా లభించే ఈ అరణ్య సంపద మన పర్యావరణ సమ తౌల్యానికి, సాంస్కృతిక వారసత్వానికి, ఆర్థిక వ్యవస్థకు మూలం. అలాంటి అడవులను రక్షించడంలో తమ ప్రాణాలను అర్పించిన అటవీ సిబ్బందిని స్మరించు కోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం దేశ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ద్వారా వన రక్షకుల ధైర్యం, త్యాగం గుర్తు చేసుకుంటూ అడవుల విలువను జాతీయ స్థాయిలో ప్రతిపాదిస్తారు. అడవులను కాపాడటం కేవలం వృత్తిపరమైన విధి కాదు, అది ఒక సవాళ్లతో కూడిన కర్తవ్యం. అరణ్య సంపదను కాపాడే క్రమంలో ఫారెస్ట్ గార్డులు, రేంజర్లు, అధికారులు ప్రతిరోజూ అనేక కష్టసుఖాలు భరిస్తారు. వేటగాళ్లు, అక్రమ కలప మాఫియాలు, వన్యప్రాణి స్మగ్లర్లు వంటి నేరగాళ్లను అడ్డుకోవడంలో వారు నిరంతరం ప్రాణహానిని ఎదుర్కొంటారు. అనేక మంది తమ కర్తవ్యాలను నిర్వర్తించే క్రమంలో ప్రాణాలను త్యాగం చేశారు. అలాంటి వీరుల జ్ఞాపకార్థమే ఈ దినాన్ని పాటిస్తారు. ఈ దినోత్సవానికి వెనుక ఒక చారిత్రక సంఘటన ఉంది. 1730 సెప్టెంబర్ 11న రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ సమీపంలోని ఖేజర్లీ గ్రామంలో బిష్ణోయి తెగ ప్రజలు అమర త్యాగం చేశారు. అప్పటి రాజు అభయ్ సింగ్ తన రాజభవనం నిర్మాణం కోసం కలప సేకరించమని సైనికులకు ఆదేశించగా వారు ఆ గ్రామంలోని చెట్లను నరికేందుకు వచ్చారు. అప్పుడు అమృతా దేవి అనే బిష్ణోయి మహిళ చెట్లను రక్షించేందుకు అడ్డుపడింది. ఆమె ధైర్య సాహసాలను అనుసరించి గ్రామంలోని 363 మంది పురుషులు, మహిళలు, పిల్లలు చెట్లను హత్తుకొని నిలబడ్డారు. సైనికులు వారిని క్రూరంగా హత్య చేశారు. ఈ సంఘటనలో 363 మంది అమరుల త్యాగంతో చెట్లు రక్షించ బడ్డాయి. ప్రకృతిని కాపాడటానికి, పర్యావరణాన్ని నిలబెట్టడానికి ఈ బలిదానం ఎంత ముఖ్యమో ప్రపంచానికి ఈ సంఘటన చాటి చెప్పింది. ఈ స్ఫూర్తి దాయక చరిత్ర ఆధారంగానే 2001లో కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11ను జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవంగా పాటించాలని ప్రకటించింది. ఈ దినోత్సవం లక్ష్యాలు స్పష్టమైనవే. అటవీ సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తించడం, వారికి గౌరవం ఇవ్వడం, అడవుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామిగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేయడం. కఠిన పరిస్థితుల్లో విధులు నిర్వహించే అటవీ సిబ్బందికి నైతిక మద్దతు ఇవ్వడం. అడవులు మన ఊపిరితిత్తులని, అవి లేకుండా మనుగడ అసాధ్యమని ప్రతీ ఒక్కరికి గుర్తు చేయడం. దేశవ్యాప్తంగా ఈ రోజు అనేక కార్యక్రమాలు జరుగుతాయి. అమర వీరుల స్మారక స్థలాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అటవీ శాఖలు ప్రత్యేక సభలు నిర్వహించి, త్యాగుల జాబితాను చదివి గౌరవం అర్పిస్తాయి. విద్యాసంస్థల్లో అరణ్య సంరక్షణ ప్రాముఖ్యతపై సదస్సులు, చర్చలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. వృక్షారోపణ కార్యక్రమాలు చేపట్టి కొత్త చెట్లను నాటుతారు. విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞలు చేస్తారు. పర్యావరణ సంఘాలు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తాయి. ప్రస్తుతం దేశ భూభాగంలో సుమారు 21 శాతం మాత్రమే అరణ్య విస్తీర్ణం ఉంది. అది సరిపోదు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు, వర్షాభావం, భూక్షయం పెరుగుతున్న ఈ కాలంలో అడవుల పరిరక్షణ అత్యవసరం. అటవీ అమరవీరుల త్యాగం మనకు శాశ్వత స్ఫూర్తి. ప్రకృతిని కాపాడటం అనేది మనందరి కర్తవ్యమని, మనం ప్రకృతిని రక్షిస్తేనే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని ఈ దినోత్సవం మళ్లీమళ్లీ గుర్తుచేస్తుంది. కాబట్టి జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం ఒక స్మారకదినం మాత్రమే కాదు, పర్యావరణ జాగరణకు చిహ్నం. అరణ్యాలను రక్షించేందుకు, జీవ వైవిధ్యాన్ని నిలబెట్టేందుకు, వనరక్షకుల త్యాగాన్ని స్మరించేందుకు, భవిష్యత్తు తరాలకు ప్రకృతి సంపదను అందించేందుకు ప్రతి భారతీయుడి మనసులో దీపంలా వెలిగే స్ఫూర్తి. బిష్ణోయిల త్యాగం, అటవీ సిబ్బంది ధైర్యం మనం మరవలేము. ఈ దినోత్సవం మనలో ప్రతి ఒక్కరినీ అడవులను రక్షించే కర్తవ్యానికి అంకితులను చేస్తూ, సహజ సంపద కాపాడే బాధ్యతను గుర్తు చేస్తుంది.

# సామాజిక అంతరాలపై గొంతెత్తిన గళం



ఆర్య సమాజ్ నేత, సామాజిక ఉద్యమ కారుడు స్వామి అగ్నివేశ్ (80) తెలంగాణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. దేశ వ్యాప్తంగా జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు, పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారు. స్వామి అగ్నివేశ్ భ్రూణహత్యలు, వెట్టిచాకిరి, మహిళా సమస్యలపై, సామాజిక అంతరాలపై గొంతెత్తారు. ప్రధానంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు సంపూర్ణ మద్దతు తెలపడమే కాకుండా, ఉద్యమ కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పాల్గొని, ఉద్యమ కారులను బలం చేకూర్చారు. 1939 సెప్టెంబర్ 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళంలోని సనాతన బ్రాహ్మణ కుటుంబంలో 1939 సెప్టెంబర్ 21న జన్మించారు. ఆయన అసలు పేరు వేపా శ్యాంరావు. నాలుగేళ్లకే తండ్రి మరణించడంతో అనంతరం ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న శక్తి అనే రాజ్యంలో దివాన్ అయిన తన తాత వారింట పెరిగారు. కోల్‌కతా లోని సెయింట్ గ్లేవియర్ కాలేజీ న్యాయశాస్త్రం, వాణిజ్యంలో డిగ్రీలు సంపాదించారు. కోల్‌కతా లోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. సభ్యసాచి ముఖర్జీ అనే ప్రఖ్యాత న్యాయవాది వద్ద జూనియర్ లాయర్‌గా పనిచేశారు. ఆ తర్వాత సభ్యసాచి ముఖర్జీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అయ్యారు. ఆర్య సమాజ్ సూత్రాలతో 1970లో "ఆర్యసభ" అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అంతేకాక, ఆయన ప్రముఖ న్యాయవాదిగా మత పరమైన సమస్యలపై మాత్రమే కోర్టులో వాదించే వారు. ఎన్నో సామాజిక సమస్యలపై పోరాటం చేశారు. ఆడపిల్ల అని తెలిస్తే భ్రూణ హత్యలు ఎక్కువగా చేయిస్తున్న రోజుల్లో అందుకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల హక్కులు, భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్య వర్తిత్వం వహించారు. 1977లో హర్యానాలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతేగాక, మంత్రిగానూ ఆయన సేవలందించారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 1981లో ఆయన మంత్రిగా ఉన్న సమయం లోనే బాలల వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు "బాండెడ్ లేబర్ లిబరేషన్ ఫ్రంట్"ను స్థాపించారు. మాయిస్టులతో చర్చలు జరపడంలో కీలకంగ పాత్ర పోషించారు. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా గళమెత్తారు. ముఖ్యంగా ఢిల్లీ చుట్టుపక్కల ఉండే క్వారీల్లో కార్మికుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. హత్యానేరం ఆరోపణల్లో 14 నెలలు జైలు శిక్ష కూడా అనుభవించారు.

2011వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో అగ్నివేష్ కూడా పాలు పంచు కున్నారు. కొందరు నిరసన కారులు తన మీద వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలతో దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆయన ఆందోళనల నుంచి విరమించు కున్నారు. 2011 సంవత్సరంలోనే మావోయిస్టులు కిడ్నాప్ చేసిన ఐదుగురు ఛత్తీస్‌గఢ్ పోలీసులను విడిపించడంలో మావోయిస్టులతో జరిపిన బృందంలో అగ్నివేష్ కూడా ఒకరు. 1970లో సన్యాసం స్వీకరించారు స్వామి అగ్నివేష్. అయితే, ఆయన మీద హిందూ వ్యతిరేక ముద్ర పడింది. ఒడిశాలోని పూరీ జగన్నాథ్ ఆలయాన్ని హిందుయేతరుల కోసం కూడా తెరవాలంటూ ఆయన డిమాండ్ చేశారు. హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే అమర్‌నాథ్ శివలింగం కేవలం ఓ మంచు ముక్క అంటూ అగ్నివేష్ కామెంట్స్ చేయడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సామాజిక కార్యకర్త స్వామి అగ్నివేశ్‌పై జార?ండ్ తదితర ప్రాంతాలలో ఆయనపై ఏబీవీపీ, బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలు పలుమార్లు దాడులు కూడా చేశారు. అయితే, అగ్నివేష్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీయడం సరికాదని స్పష్టం చేసింది. సెంటిమెంట్ మిళితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. 2008లో ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో జరిగిన జమైత్ ఉలేమా ఈ హింద్ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలకు హిందూ సంఘాల నుంచి ప్రతిఘటన ఎదురైంది. ఎవరో కొందరు ఉగ్రవాదులు చేసే తప్పుడు పనులకు మొత్తం మతాన్ని తిట్టడం సరికాదని ఆయన అన్నారు. అసలు అమెరికానే నెంబర్ వన్ టెర్రరిస్టు అని కూడా అన్నారు. అగ్నివేష్ బిగ్ బాస్‌లో కూడా పాల్గొన్నారు. 2011 సంవత్సరంలో నవంబర్ 8 నుంచి 11 వరకు హిందీ బిగ్ బాస్ హౌస్‌లో అతిథిగా ఉన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్యవర్తిత్వం వహించారు. భిన్న మతాల మధ్య పలు అంశాలపై ఆయన వారధిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమానికి స్వామి అగ్నివేష్ మొదటినుంచి సంపూర్ణ మద్దతుగా నిలిచి, ఉద్యమ సందర్భంలో జరిగిన సమావేశాలు, కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు. కాలేయ సంబంధిత సమస్యతో ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో చేరి, శరీరంలో కొన్ని అవయవాలు విఫలం (మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్) చెందడంతో కొద్ది రోజులు ఆయన వెంటిలేటర్ పైనే చికిత్స పొందుతూ, 2020 సెప్టెంబర్ 11న శుక్రవారం మృతి చెందారు. ఆధ్యాత్మికం, మత పరమైన అంశాలపై స్వామి అగ్నివేశ్ పలు పుస్తకాలు కూడా రాశారు. రాజీవ్ గాంధీ నేషనల్ సద్భావనా అవార్డు, రైట్ లైవ్లీహుడ్ అవార్డులు ఆయనను వరించాయి.

# ఆల్‌ఖైదా ఉగ్రదాడి మరువగలమా!



సెప్టెంబరు 11 ఘటనగా పేరెన్నిక గన్న న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద దాడి జరిగి నేటికి 24 ఏళ్లు గడిచింది. ఈ సంఘటన ద్వారా బిన్ లాడెన్ గురించి ప్రపంచానికి మొత్తం తెలిసింది. అయితే కార్యాన్ని తన చేతుల మీద నిర్వహించిన వ్యక్తి లాడెన్ కాగా దీనికి సూత్రధారి మాత్రం వేరే ఉన్నాడు. 2001 సంవత్సరం సెప్టెంబరు 11న మంగళ వారం ఉదయం 8.45కు అమెరికా దేశంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైన లాడెన్ టీమ్ జరిపిన దాడులను చరిత్ర అంతత్వరగా మరవలేదు. ప్రపంచ దేశాలన్నీ ఒక్కసారిగా ఈ ఘటన కారణంగా ఉలిక్కి పడ్డాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలపై ఆల్‌ఖైదా పక్కా వ్యూహంతో జరిపిన దాడులవి. ఆ రోజు ఉదయం 10 మంది ఆల్‌ఖైదా తీవ్రవాదులు.. వాణిజ్య సేవలందించే నాలుగు ప్రయాణికుల జెట్ విమానాలను దారి మళ్లించారు. హైజాకర్లు రెండు విమానాలను న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్(ప్రపంచ వాణిజ్య సంస్థ)కు చెందిన జంట సౌధాలను ఢీ కొట్టించారు. సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలకు చెందిన వారే ఈ ఘటనకు పాల్పడినట్లు తర్వాతి కాలంలో గుర్తించారు. ఈ బృందానికి అప్పటి ఆల్‌ఖైదా నాయకుడు ఓసామా బిన్ లాడెన్ నేతృత్వం వహించారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన దాడి ఘటనలో ప్రయాణికు లందరూ, భవనాల్లో పనిచేస్తున్న అనేక మంది ఇతరులు దుర్మరణం పాలయ్యారు. రెండు సౌధాలు(భవనాలు) అందరూ చూస్తుండగానే గంటల వ్యవధిలో కుప్పకూలి పోయాయి. సమీపంలోని భవనాలు ధ్వంసం అవడం, మరికొన్ని పాక్షికంగా దెబ్బతినడం జరిగింది. మూడో విమానాన్ని హైజాకర్లు వాషింగ్టన్ డీ సీ కి వెలుపల ఉన్న ఆర్లింగ్టన్, వర్జీనియాలోని పెంటగాన్ పైకి వదిలారు. నాలుగో విమానాన్ని అందులోని కొందరు ప్రయాణీకులు మరియు విమాన సిబ్బంది తిరిగి దానిని నియంత్రించే ప్రయత్నం చేసినప్పుడు, గ్రామీణ పెన్సిల్వేనియా లోని షాంక్స్ విల్లేకి సమీపంలో ఉన్న ఒక మైదానంలో అది కుప్ప కూలింది. దీనిని హైజాకర్లు వాషింగ్టన్ డీ సీ వైపుకు మళ్లించారు. విమానాల్లో ప్రయాణించిన ఏ ఎక్కరూ ప్రాణాలతో బయట పడలేదని వార్తా సంస్థలు నివేదించాయి. 2001 సెప్టెంబరు 11 దాడుల్లో 2763 మంది బాధితులు, 19 మంది హైజాకర్లు మరణించారు. న్యూయార్క్ ప్రభుత్వారోగ్య శాఖ నివేదిక ప్రకారం, జూన్ 2019 నాటికి అగ్నిమాపక దళ సిబ్బంది మరియు పోలీసులు సహా రక్షణ చర్యల్లో పాల్గొన్న 836 మంది మరణించారు. రెండు భవనాల్లో దుర్మరణం పాలైన మొత్తం బాధితుల్లో 343 మంది అగ్నిమాపక దళ సిబ్బంది, 23 మంది న్యూయార్క్ నగర పోలీసులు, 37మంది పోర్ట్ అథారిటీలకు చెందిన పోలీసు అధికారులు ఉన్నారు. ఇంకా పెంటగాన్ భవనంపై జరిగిన దాడుల్లో అమెరికన్ ఎయిర్ లైన్స్ కు చెందిన 64 మంది, భవనాన్ని ఢీ కొన్న అమెరికన్ ఎయిర్ లైన్స్ ఫ్లయిట్ లోని 77 మందితో సహా 189 మంది ప్రాణాలు కోల్పోయారు. పెన్సిల్వేనియాలో కుప్ప కూలిన ఫ్లయిట్ లోని 44 మంది ప్రాణాలు అనంత వాయువులలో కలిసి పోయాయి. మరణించిన వారిలో అత్యధికులు సాధారణ పౌరులే. వారిలో 78 కి పైగా ఇతర దేశాలకూ చెందిన వారున్నారు. సెప్టెంబర్ 11 దాడుల కుట్ర వెనుక ప్రధాన సూత్రధారి ఖలీద్ షేక్ మహ్మద్. 1996లో అతను తన వ్యూహాన్ని ఒసామా బిన్ లాడెన్‌కు వివరించాడు. ఆ సమయంలో, బిన్ లాడెన్ మరియు అల్ ఖైదాలు మార్పు దశలో ఉన్నాయి. సూడాన్ నుంచి తిరిగి ఆఫ్ఘనిస్తాన్‌కు మకాం మార్చు కున్నారు. 1998 ఆఫ్రికన్ దౌత్య కార్యాలయంపై బాంబు దాడులు మరియు బిన్ లాడెన్ యొక్క 1998 ఫత్వా ఒక మలుపును గుర్తించాయి. అంటే బిన్ లాడెన్... అమెరికా సంయుక్త రాష్ట్రాలపై దాడులకు కుట్ర పన్నే యోచనలో ఉన్నట్లు అర్థమైంది. 1998లో విమానాల దారి మళ్లింపుకు వ్యక్తులకు శిక్షణ ఇవ్వడం సహా యూ.ఎస్. ఏ లో దాడులకు అల్‌ఖైదా సన్నద్ధ మవుతోందని అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు డైరెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ తీవ్రవాద నిరోధన కేంద్రం తెలిపింది. అమెరికా రక్షణ శాఖ ఎంతో శక్తివంతమైనది, సీఐఏ ఎంతో ముందు చూపు కలిగి ఉన్నదైనప్పటికీ ఆల్‌ఖైదా టీమ్ పక్కా ప్రణాళికతో అనుకున్న విధంగా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పైన దాడులు జరప గలిగింది. 9/11సంబంధిత కమిషన్ 2004 జూలై 22న సమర్పిత తమ నివేదికలో, దాడుల కుట్ర వెనుక ప్రధాన సూత్రధారి వ్యూహ కర్తగా, ఖలీద్ షేక్ మహ్మద్ అని పేర్కొంది. ఈ సంఘటనకు బాధ్యుడని ప్రకటించుకున్న బిల్ లాడెన్ మే 2, 2011 నాడు యూఎస్ బలగాలు, పాకిస్తాన్‌లో లాడెన్ తల దాచుకున్న స్థలాన్ని గుర్తించి, లాడెన్ ను హత మార్చాయి. వి7 బిలియన్ డాలర్ లను ఆ నాటి బాధిత కుటుంబాలకు 2001 నుండి 2004 వరకు అందజేశారు. 18, 2001 డిసెంబర్ 18న అమెరికన్ కాంగ్రెస్ సెప్టెంబర్ 11వ తేదీని ఆ నాటి మృతుల జ్ఞాపకార్థం దేశభక్తుల దినంగా ఆమోదించింది. 2009లో అమెరికన్ కాంగ్రెస్, సేవ మరియు జ్ఞాపక దినంగా ప్రకటించింది.

## చైనా-ఇండియా బంధం బలపడేనా?

ప్రపంచ రాజకీయ వాతావరణం వేగంగా మారిపోతున్న తరుణంలో, ఆసియాలోని రెండు అతిపెద్ద దేశాలైన భారతదేశం, చైనాల మధ్య సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ.. ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్పణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోడీ చైనాలో పర్యటించడం విశేషం. గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి. షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత్-చైనా సంబంధాల్లో పరస్పర మైత్రి బంధం బలపడడం ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి కోసం ఆసియా దేశాలు వెతుకుతున్న దారిని ప్రతిబింబిస్తుంది. భారతీయులకు టూరిస్ట్ వీసాలు జారీ చేయడానికి చైనా ముందుకు రావడం, నేరుగా విమాన సర్వీసులను పునరుద్ధరించే ప్రక్రియ మొదలవడం వంటి నిర్ణయాలు పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలకు దోహద పడతా యి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు సంకీర్ణ ప్రపంచ రాజకీయాల నడుమ భారత్-చైనా వ్యూహాత్మక భాగస్వా మ్యాన్ని బలపరుస్తున్నాయి. ఈ భేటీలో ఒక ముఖ్యమైన అంశం మూడో దేశ జోక్యాన్ని అనుమతించకుండా, పరస్పర వ్యూహాత్మక సార్వభౌమత్వాన్ని గౌరవించుకోవాలని ఇరుదేశాల మధ్య అంగీకారం ఏర్పడింది. ఇది భారతదేశం, చైనా రెండూ తమ స్వతంత్రతను కాపాడుకుంటూనే, పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలన్న ధృఢ సంకల్పానికి సంకేతం. అలాగే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన మరో అంశం, చైనా కంపెనీలకు భారత్‌లో అవకాశాలు కల్పించడం ద్వారా విద్యుత్ వాహన రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం. భారతదేశంలో పెరుగుతున్న ఇ-వాహన అవసరాన్ని తీర్చడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషించగలదు. ఇరుదేశాల మధ్య పునర్నిర్మిత మైత్రి వాతావరణం, భారత్‌కు బ్రిక్స్, ఎస్‌సీఓ వంటి అంతర్జాతీయ వేదికలపై మరింత బలమైన నాయకత్వాన్ని అందించే అవకాశాన్ని తెలియజేస్తుంది. చైనా నుండి వస్తున్న మద్దతు, భారతదేశం విశ్వవ్యాప్తంగా ప్రభావాన్ని పెంచే అవకాశాలను ప్రసారం చేస్తోంది.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర: సిపిఐ




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, తిప్పి కొట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేశ్ పిలుపునిచ్చారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల, దొరలు భూస్వాముల పీడనం నుంచి ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సిపిఐ ఆధ్వర్యంలో జరిగింది అన్నారు. దొరల దౌర్జన్యం ఆగడాలకు వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ సిపిఐ లో చేరి ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. 3000 గ్రామాలను దొరల నుంచి విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు వీరులు అమరులయ్యారన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని, బిజెపి హిందూ-ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తోందన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించేందుకు ఆపసోపాలు పడుతుందన్నారు. ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అసలైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ,శ్రీరామ్, ఎర్ర కురుమయ్య,రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష,శ్రీదేవి, భూమిక,మహిళా నేతలు వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా, హక్కుల సాధనకై పోరాడాలని జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఈరోజుఐలమ్మ 40వ వర్ధంతిని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి శ్వేతా నగర్ ఆఫీస్ లో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన పండించిన పంట ను అన్యాయంగా తరలించకపోతున్న విసునూరు దొర రామచంద్ర రెడ్డి పై తిరగబడి తరిమికొట్టిందన్నారు. తుపాకి ధరించి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దూకిందన్నారు. కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయలేదని ఆ పోరాట స్ఫూర్తిని మహిళలు పునికి పుచ్చుకోవాలి అన్నారు. ఇప్పటికీ మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు, వరకట్నం వేధింపులు ఆగటం లేదన్నారు. వ్యతిరేకంగా పోరాడాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష, భూమిక, వెంకటమ్మ, శ్రీదేవి, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సంబరాలు..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** బీజేపీ మండల్ అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన నూతన ఉపరాష్ట్రపతి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విజయం సాధించడం వలన కమాన్పూర్ మండల కేంద్రంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ మచ్చ గిరి రాము మట్ట శంకర్ జంగపల్లి అజయ్ మల్లారపు అరుణ్ కుమార్ అంతకాని విశ్వతేజ పెద్దపల్లి శ్యాంసుందర్ మట్ట మల్లేష్ కొమ్ము శ్రీనివాస్ గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


## పదోన్నతి పొందిన రాథోడ్ శ్రావణ్ కు ఘన సన్మానం



**అగ్నిధారన్యూస్ గుడిహత్నూర్** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గుడిహత్నూర్ లో విధులు నిర్వహిస్తూ, ఇటీవల సహాయ ఆచార్యుని గా పదోన్నతి పై ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ ఆదిలాబాదుకు వెళ్లినా రాథోడ్ శ్రావణ్ కు గుడిహత్నూర్ కళాశాల ప్రిన్సిపాల్ భోధన బోధనేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.పదోన్నతి పొందిన రాథోడ్ శ్రావణ్ కు ఆత్మియ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదోన్నతి, సహజమని అన్నారు.రాథోడ్ శ్రావణ్ తన యొక్క విధి నిర్వహణలో భాగంగా విద్యార్థిని విద్యార్థులను నాణ్యమైన విద్యను భోధిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## కల్వకుర్తిలో పేకాటరాయులు అరెస్ట్

### 9 మందిని అదుపులో తీసుకున్న కల్వకుర్తి పోలీసులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని యాదాద్రి హోమ్స్ లో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేయగా తొమ్మిది మందిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కల్వకుర్తి రెండవ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో నరేష్,అజయ్,సంతు యాదవ్ విక్కీ, శ్రీను అఖిల్ గౌడ్,సుమంత్ గౌడ్,శశాంక్, కృష్ణారెడ్డి, లను అరెస్టు చేసి వారి నుండి 9 సెల్ ఫోన్లు తోపాటు 1లక్ష 44 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు కల్వకుర్తి రెండవ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# పోరాటాలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి

గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వనపర్తిలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. "ఆమె ధైర్యసాహసాలు, త్యాగబలం నేటి తరానికి మార్గదర్శనం చేస్తాయి. చాకలి ఐలమ్మ వీరత్వం తెలంగాణ మహిళలకు ప్రత్యేకమైన స్ఫూర్తి. తిరుగుబాటు చేస్తే ఎవరినైనా ఎదుర్కోవచ్చని చాటి చెప్పిన వ్యక్తిత్వం ఆమెది" అని అన్నారు.అలాగే గ్రామీణ ప్రజల హక్కుల కోసం ఐలమ్మ గళమెత్తిన తీరు తెలంగాణలో సామాజిక న్యాయ పోరాటాలకు పునాది వేసిందని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రజాసమస్యలపై నిబద్ధతతో పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు.

# రానున్నది బిఆర్ఎస్.. కేసీఆర్ ప్రభుత్వమే...

- -6గ్యారంటీలు, 420హామీలు మోసం చేసింది కాంగ్రెస్
- -అమలు చేసేది ఎప్పుడో ప్రజలకు చెప్పాలి
- -కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, రాసింది మన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు
- -అధికారం లోకి వచ్చిన 100రోజుల్లో అన్నారు.. అమలే లేదు
- -రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్తాం
- -కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ కన్వీనర్ తాటికొండ శంకర్

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** మంథని నియోజకవర్గం, కమాన్ పూర్ మండలం అభివృద్ధి జరిగింది.. అంటే బిఆర్ఎస్ కేసీఆర్, పుట్ట మధు గారి సారాధ్యంలోని అభివృద్ధి జరిగిందని అన్నారు.కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎలక్షన్లప్పుడు కాంగ్రెస్ పార్టీ కొందరిని లోబర్చుకొని, ప్రలోభాలకు గురిచేసి గద్దెనక్కారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన మరియు జరిగిన అభివృద్ధి ఏంటంటే..? ఏం లేదని, నాయకులు మాత్రం మట్టి మాఫియా, ఇసుక మాఫియా ఇతర మాఫియాలు చేస్తూ సంపాదిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ రాబోయే ఎలక్షన్లో డబ్బు సంచులతో వచ్చి గెలుద్దాం అని అనుకుంటున్నారని అన్నారు. కానీ ప్రజల దృష్టిలో బిఆర్ఎస్, కేసీఆర్, పుట్ట మధు గారు ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ గారు ఇంటి పెద్దకొడుకై కాంగ్రెస్ ప్రభుత్వం 200 ఇచ్చే పెన్షన్ ను 2000 కు పెంచిన ఘనత, పెద్దబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, లక్షా నూటపదహారు ఇచ్చి పేదోళ్ల బిడ్డల పెండ్లి చేసింది, బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ గారని, ప్రజలు మర్చిపోరని వివరించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎలక్షన్స్ లో లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని, హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చాక వరకు ఎంత మంది బిడ్డలకు తులం బంగారం ఇచ్చారని, ప్రజలకు చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి కుంటుపడిపోయిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు మీరు అనుకుంటే సరిపోదని, 100రూ బుగ్గ పెట్టలేని స్థితిలో రాష్ట్రం ఉందా అని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు.మార్నింగ్ న్యూస్ పేరుచెప్పి ప్రజల సమస్యలు, చెప్పకుండ, ఇష్టరీతిలో మాట్లాడుతుంటే ఇప్పటివరకు ఓపికతో ఉన్నామని, మీ నాయకున్ని కూడా నీకన్నా ఎక్కువగా మాట్లాడతాం అని తేల్చిచెప్పారు, మీరు, మీ నాయకులు కేసులు తప్ప చేసింది ఎం లేదని, ఇకమీద కూడా ఆరోపణ చేస్తే సహించబోమని, రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని తెలియజేశారు. 40 సంవత్సరాలు దుద్దిల్ల కుటుంబానికి అవకాశం వస్తే జూలపల్లి గ్రామంలో 4 కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు 4 ఉద్యోగాలు ఇచ్చుకోలేని దౌర్భాగ్యస్థితిలో మంథని కాంగ్రెస్ నాయకత్వం ఉందని ఆరోపించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి ప్రజలే సమాధానం చెప్తారని అన్నారు. కమాన్ పూర్ రోడ్ నుండి జూలపల్లి ఓసీపీ -1 వరకు డబుల్ రోడ్ వేసిన చరిత్ర మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గారిది, బిఆర్ఎస్ పార్టీ దని అన్నారు, జూలపల్లి గ్రామంలో మల్లన్న దేవాలయం రోడ్, కమ్యూనిటీ హాల్, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జూలపల్లి గ్రామంలో ఎంతో మంది పేదవారికి, విద్యార్థులకు సహాయం అందించిన చరిత్ర మా పుట్ట మధన్నా గారిదని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాడికొండ శంకర్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు మేకల సంపత్ యాదవ్, కొట్టె భూమయ్య, గుర్రం లక్ష్మీమల్లు, పోల్దాసరి సాయికుమార్, జూలపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వినోద్ కుమార్, గ్రామ యూత్ అధ్యక్షులు అనవైన దేవేందర్, సీనియర్ నాయకులు అనవైన భూమయ్య, ఆదివారహా స్వామి టెంపుల్ మాజీ డైరెక్టర్ అనవేన కొండయ్య, కొల్లిపాక శంకర్, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, ఆకుల గట్టయ్య, బోయిని బాలకృష్ణ, సాగర్ల పవన్, చొప్పరి శీను, అల్లి సురేష్, అల్లి కొమరయ్య, అగ్గి బాపు,ఇరువురాల తిరుపతి, తోట రాజ్ కుమార్, సాయి తేజ, సిద్దూ, సందీప్, ప్రవీణ్, అజయ్, శ్రీకర్, అఖిల్, అజయ్, అశోక్, అరుణ్, సాయి, అరుణ్ తేజ, సాయి తేజ, అంజి, వాసు, మధుకర్, అరవింద్, సాయి కిరణ్, ప్రన్ను, వంశీ, బన్నీ, అఖిల్, లడ్డూ, వంశీ, అసుకుమార్, రామ్ చరణ్, నవీన్, అనవేన అశోక్, బర్ల శీను, బర్ల మారుతి, బర్ల విజయ్ కుమార్, ఆడెపు రాజేశం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ బలోపేతం చేయాలి




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి ప్రెస్ క్లబ్** సంస్థాగతంగా బలోపేతానికి పార్టీ శ్రేణులు పని చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న రాజనర్సయ్య మాట్లాడుతూ పార్టీ నిర్మాణ పనివిధానం సెక్టార్, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు కోసం నాయకులు నియోజకవర్గల వారీగా కార్యాచరణ రూపొందించి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. భూస్వాముల, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికార వెట్కపు అడుగులు వేయాలని సూచించారు. రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అనంతరం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, మంథని అసెంబ్లీ ఇంచార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, రామగుండం అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య, ప్రధాన కార్యదర్శులు మారపెల్లి రవికుమార్, సాతురి అనిల్, నాయకులు బోయిని, ఇరుగురాల సదానందం, కోటపర్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో ఐఎఫ్టియు నిరసన




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మో ట్రిక్ భారత్ పర్యటనను సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ వ్యతిరేకించింది.ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసి పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ సెప్టెంబర్ 8 నుండి 10 వరకు భారత్ ను సందర్శిస్తున్నారని,ఇజ్రాయెల్ గాజా లో మారణహోమం కొనసాగిస్తున్నప్పటికీ గాజా,వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై దాడులను తీవ్రతరం చేస్తున్నప్పటికీ,ద్వైపాక్షిక పెట్టుబడి,స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సిద్ధం కావాలని భారత ప్రభుత్వం ఇజ్రాయెల్ మంత్రిని ఆహ్వానించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు.ఇజ్రాయిల్ మంత్రి పర్యటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.గాజాలో తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలని,మారణహోమానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు,ఇతర ఇజ్రాయెల్ అధికారుల పై విచారణ చేపట్టాలని,ఇజ్రాయెల్ ప్రభుత్వంతో అన్ని సంబంధాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య,జీ.మల్లేశం,నాయకులు ఎం.కొమరయ్య,కే.ధర్మేందర్,సదానందం,ఈదునూరి బాబు,ప్రేమ్ కుమార్,తిరుపతి,శ్రీనివాస్, పోచం పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఎస్సై చైతన్య కిరణ్



**అగ్నిధారన్యూస్"(సంగారెడ్డి)"** జాతీయ న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలోఈనెల 13వ తేదీన అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ లోక్ అదాలత్ ద్వారా భూ వివాదాలు,వాహన ప్రమాద పరిహార కేసులు,చిట్ ఫండ్ కేసులు,వైవాహిక కేసులు ఆస్తి తగాదాలు అలాగే అన్ని రకాల రాజీ పడదగిన సివిల్ మరియు క్రిమినల్ కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షిదారులు అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చని,కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ చైతన్య కిరణ్ బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు.

# నిజమైన పోరాట వీరులు కమ్యూనిస్టులే




**సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించిన బాల్ రెడ్డి.**

**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండలంలోని దగడపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించిన పార్టీ కార్యదర్శి డి బాల్ రెడ్డి. బాల్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువన్ పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ గారి 40 వర్ధంతి సందర్భంగా ఆమెకు మా ఘన నివాళులు అర్పిస్తున్నాం. అదేవిధంగా చిన్నంబావి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మండల నాయకులు దర్గా స్వామి.వెంకటస్వామి. దగడపల్లి గ్రామ కార్యదర్శి వెంకటస్వామి.గ్రామ నాయకులు శంకరయ్య.అల్లన్న.బాలస్వామి. రాముడు బాల పీర్. తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**సమత ఫౌండేషన్ , సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు**



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** మనమంతా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా ఫౌండేషన్, సమతా గ్రంధాలయ నిర్వహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అన్నారు. ఈ మేరకు బుధవారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి వారు హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియా డారు. ఆడది అంటే అబలకాదు అన్ని రంగాల్లో ముందుండాలని చాకలి ఐలమ్మ చూపిన తెగువను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. విసునూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నడుంబిగించి తన పంటను కాపాడుకుందన్నారు. దేశ్ముఖ్ గుండాలను ఎదిరిస్తూ సామాజిక వివక్ష అణిచివేత మీద అన్ని తరగతుల ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నడిపిన అటు వంటి చరిత్ర చాకలి ఐలమ్మదని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్, సమతా సైనిక దళ్ రామగుండం ఇన్చార్జి గూడూరి లవన్ కుమార్, సభ్యుడు గన్న మహేష్, బెక్కం నిఖిల్ సాయి, బెక్కం సత్తయ్య, బెక్కం ఐల తదితరులు పాల్గొన్నారు

# 15వ ఉపరాష్ట్రపతికి ఎన్నికైన సి పి రాధాకృష్ణన్ కు శుభాకాంక్షలు




**బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య.**

**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ భారతదేశ 15 ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్ కు చిన్నంబావి మండల కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజల తరపున ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు. సిపి రాధాకృష్ణ అసలు పేరు చంద్రపురం పొన్న స్వామి రాధాకృష్ణన్. ఈయన 1957 లో తమిళనాడులో జన్మించారు అన్నారు. 16 ఏళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్ జెన్ సంగ్లే సంఘాలలో పనిచేశారు. 1998. 99 సంవత్సరంలో కోయంబత్తూర్ నుంచి బిజెపి పార్టీ తరఫున ఎంపీగా గెలుపొందారు. 2023లో జార?ండ్ గవర్నర్గా పనిచేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన సిపి రాధాకృష్ణన్ ను గుర్తించి నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరు లాంటి వ్యక్తి అని గమనించి బిజెపి పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బిజెపి పార్టీ ప్రకటించడం చాలా సంతోషకరం. ఎలాంటి సమస్యలైనా సామరస్యంగా అలవోకుగా పరిష్కారం చేసే నైపుణ్యం ఉన్నది. తగవులు పెట్టకుండా సమస్య పరిష్కారం చేస్తాడన్న వ్యక్తిగా ప్రసిద్ధి ఉంది అని బిజెపి పార్టీ గుర్తించి ఉపరాష్ట్రపతిగా అభ్యర్థిని ప్రకటించడం చాలా సంతోషకరమని అత్యధిక ఓట్లతో సిపి రాధాకృష్ణన్ గెలవడం సంతోషకరం అని కొల్లాపూర్ నియోజక వర్గ మరియు చిన్నం బావిమండల ప్రజల తరఫున బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ మల్లయ్య ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

**తాను చదివిన స్కూల్ సందర్శన మరువలేనిది.**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి ప్రెస్ క్లబ్** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను చదువుకున్న అప్పన్నపేట పాఠశాల ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను మననం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యారంగం పటిష్టానికి పని చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికై మొదటిసారి తాను చదువుకున్న పాఠశాలకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కొమురయ్యను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ

**చిత్ర పటానికి నివాళులర్పించిన నాయకులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన నాయకులు ఈ కార్యక్రమంలో , బీజేపీ రాష్ట్ర నాయకులు దుర్గ ప్రసాద్, బిజేపీ మున్సిపాల్టీ చైర్మన్ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి, బి సి సబ్ ప్లాన్ నాయకుడు రాజేందర్ శేఖర్ రెడ్డి, పట్టణ బీజేపీ అధ్యక్షుడు బాబిదేవ్,తది తరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని అల్విజాన్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మజీదును విద్యుత్ దీపాలతో, సెట్టింగులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రి ప్రత్యేక నమాజు, జాగరణ.. ప్రవక్త మానవాళికి ఆయన ఇచ్చిన సందేశం, జీవితం, సౌభ్రాతృత్వం గురించి వక్తల ఉపన్యాసాలు జరిగాయి. సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో పిల్లలు, పెద్దలు, మతపెద్దలు కార్లు, బైకులతో జండాలు పట్టుకుని పట్టణ పురవీధులగుండా భారీ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం నమాజు సమయానికి ర్యాలీ అల్విజాన్ మజీద్ దగ్గర ముగిసింది.నమాజు అనంతరం.. మతపెద్దలు మాట్లాడుతూ.మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన చెప్పిన భక్తి, ప్రేమ, శాంతి,సహనం, సౌభ్రాతృత్వం గురించి మంచినడవడిక లాంటి సందేశాన్ని ఆచరించాలని అప్పుడే మన జీవితాలకు అర్థం ఉంటుందని ముస్లిం మత పెద్దలు అన్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగా నమాజు అంతరం మజీద్ భద్రపరిచిన మహమ్మద్ ప్రవక్త నూరే ముబారక్ దర్శనానికి ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి పేరు పేరున అల్విజాన్ మజీద్ కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## తీరని యూరియా కష్టాలు బారులు తీరిన రైతులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**నవతెలంగాణ తలకొండపల్లి రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం మండల పరిధిలోని ప్రతీ సీజన్‌కి 5 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 120 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే రావ డంతో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వెల్జాల్, పడకల్ మండ ల కేంద్రంలోని గ్రోమోర్ ఫెర్టిలైజర్ దుకాణానికి బస్తాల యూరియా రావడంతో రైతులు ఆధార్ కార్డులు తీసుకొని గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. ఒక్కొక్కరికి 2 బస్తాల చొప్పున మాత్ర మే ఇచ్చామని మండల వ్యవసాయాధికారి రేణుక చక్రవర్తిని తెలిపారు. కాగా తాము నాట్లు వేసి 20 రోజులవుతోందని, యూరియా అందకపోవడంతో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉ ందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణంలో దొంగలు హల్ చల్

**డబ్బులు ఎరచూపి నగదు తో పరార్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని బ్యాంకులో బంగారు నగలు తాకట్టు పెట్టి డబ్బులు తీసుకుని స్వగ్రామానికి వెళ్తుండగా గుర్తు తెలియని దుండగులు డబ్బులు ఎర చూపి బైక్ లో ఉన్న నగదును తీసుకొని పరారీ అయిన సంఘటన మంగళవారం కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది.. పోలీసుల వివరాల ప్రకారం. వంగూరు మండలం ఉల్పరకు చెందిన రెడ్డమోని రాము ఎస్బిఐ బ్యాంక్ లో బంగారం కుదవపెట్టి రూ,2,79,000 లు తీసుకొని ఇంటికి వెళ్తూ పెట్రోల్ పోసుకొనుటకు బంకుకు వెళ్లాడు. మార్గమధ్యలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ముందు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వెనకాల వస్తూ డబ్బులు క్రింద పడినవి మీ డబ్బులేనా అని ఆయనతో అన్నారు. దీంతో బైక్ ఆపి దిగి చూడగా ఒక వ్యక్తి బైక్ కవర్ లో ఉన్న డబ్బును తీసుకొని పరారీ అయినట్లు బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే పై నేను చేసిన వ్యాఖ్యలు నిరూపించాలి

**కాంగ్రెస్ నాయకులపై సవాల్ విసిరిన ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఆర్ ఆర్ ఆర్ విషయంలో తను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పై ఎలాంటి ఆరోపణల చేయలేదు అని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ అన్నారు. రోడ్డు నిర్మాణం విషయంలో రైతులు చేస్తున్న ధర్నాలో నేను ఎక్కడ పాల్గొనలేదు అని అన్నారు.బాధిత రైతులు నన్ను ఎవరు ఎక్కడ కలవ లేదు అని ఎమ్మెల్యే నీ విమర్శించినట్లు మాట్లాడుతున్న కొంత మంది కాంగ్రెస్ నాయకులు నిరూపించాలి అని సవాల్ విసిరిన ఉప్పల వెంకటేష్

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**పాఠశాల కరస్పాండెంట్ మోహనరాజా.**

**ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్ జి ఎఫ్ పెద్దపల్లి జోనల్ స్థాయి క్రీడలను ఏర్పాటు చేయగా పెద్దపల్లి మండలం పెద్ద కలవల గ్రామంలో నోబెల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రిషిక శ్రీ కబడ్డీలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని అన్నారు, ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ మోహన్ రాజా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అభినందించారు. ముందు ముందు ఇదే స్ఫూర్తితో క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనపర్చాలని ఆకాంక్షించారు, విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన గురువును తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు

**ఉపాధ్యాయులను సన్మానించిన బి ఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్**



**అగ్నిధార న్యూస్ (కల్వకుర్తి)** నవ తెలంగాణ తలకొండపల్లి విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు, విద్యార్థులను జీవితాల్లో వెలుగును నింపే ఉపాధ్యాయులు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయల దినోత్సవాని ప్రధానోపాధ్యాయురాలు డా,నసీం సుల్తానా అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలతో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్ధమయ్యేందుకు భోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయన్నారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అందరి మన్ననలు పొందేది ఉపాధ్యాయ ఉద్యోగమేనని అన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు బడుల్లోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఎక్కువ మంది కొత్త ఉపాధ్యాయులే ఉన్నారని వారందరూ ఎంతో ఉత్సాహంగా తమ తమ విధులను నిర్వర్తిస్తున్నారని కొత్తగా వచ్చిన టీచర్లకు కితాబిచ్చారు, ఉపాధ్యాయులు క్రొవ్వొత్తులాంటి వారని, తను కరుగుతూ విద్యార్థి జీవితాల్లో వెలుగును నింపే పవిత్రమైన వృత్తిలో కొనసాగుతు విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని సూచించారు విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణించటం జరుగుతుందని. విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని ఆయన కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కేశవులు, శేఖర్ వెంకటరెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీదేవి, ప్రసూన,పూర్ణమా ఆదర్శరావు, చంద్రకళ నాగజ్యోతి అనితా శోభారాణి, బాలక్రిష్ణ, లావణ్య, హాక్రిష్ణ విద్యర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం

**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ,రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఎస్.కె రావ్ ఆడిటోరియంలో 19 రాష్ట్రాలకు చెందిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్ సీనియర్ కన్సల్టెంట్స్ తో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను వినోదపు పన్ను,వారాంతపు సంత,వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 64 మంది సీనియర్ కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు.తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా,అన్నా దొరై,అజిత్ కుమార్, ఆశాలత,ఉపేందర్ మరియు శ్రీనగర్, జమ్మూ కాశ్మీర్, జార?ండ్,ఉత్తరప్రదేశ్, తమిళనాడు,చత్తీస్గఢ్ వివిధ రాష్ట్రాల కన్సల్టెంట్లు పాల్గోన్నారు.

## యుద్ధ పోరాటానికి స్ఫూర్తి దాయకం చాకలి ఐలమ్మ

**చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్- పదర మండలాల బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా శక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అచ్చంపేట బి ఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి,మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు

## గ్రూప్ -1పరీక్షలు మొదటి నుంచి నిర్వహించాలి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, దారమోని గణేష్.**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకుడు ధారమోనీ గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం నిర్వహించి నటువంటి పరీక్షలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు పత్రాలను అందచేసి సంబరాలు చేసిన రేవంత్ సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం దగ్గర పడుతున్న జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఇప్పటి వరకు మీరు ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి అని ప్రశ్నించిన దారమోని గణేష్.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్ష నిర్వహణలో ఎక్కడ పారాదర్శకతలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇష్టం వచ్చినట్టుగా పరీక్షలు నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందని, నిరుద్యోగుల సమయాన్ని వృధా చేసిందని గణేష్ ఎద్దేవా చేశారు.వెంటనే గ్రూప్ -1 పరీక్షను తిరిగి నిర్వహించి జీవో నెంబర్ 29 ని రద్దు చేసి ,సెలెక్షన్స్ లో రిజర్వేషన్ల ప్రకారం పోస్టులను ప్రకటించాలి. గత గ్రూప్ -1 పరీక్షల్లో తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని.ఈ సారి అలా జరగకుండా చూడాలని గణేష్ సూచించారు.హైకోర్టు తీర్పు అనుగుణంగా రీవాల్యుయేషన్ సరిగ్గా జరగనియెడల మళ్లీ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్ ని నిర్వహించాలని బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ పార్టీ నాయకులు సిద్ధమోని రమేష్ గౌడ్, యువజన నాయకుడు పెరుమాళ్ళ కృష్ణ, శేఖర్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే వరకు కేంద్రంపై మా పోరాటం ఆగదు

**తలకొండపల్లి మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలి,అని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో రోడ్డుపై ధర్నా చేస్తున్నా బీజేపీ పట్టించుకోలేదు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతోంది. ప్రత్యేక పార్లమెంట్ సమావేశమై ఏర్పాటు చేయాలి బీసీ బిల్లుపై చర్చ జరగాలి. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలి.చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దు,బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు,కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారు. కానీ బీసీల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదు.అని ఆయన అన్నారు.రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుంది, 42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేస్తాము, బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు. ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు.బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలి. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్గా నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టాడు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్గా సర్వే చేసారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్థారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే . ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలనీ ఆకాంక్షిస్తున్నను.బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటమని అనడం సిగ్గుచేటు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది అని దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

గురువారం 11 సెప్టెంబర్ 2025
http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

## హనుమాన్ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజ

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ పట్టణంలోని తిలక్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శివ శ్రీ రామగిరి చంద్రకాంతయ్య ఆధ్వర్యంలో ఉదయం నుండి అర్చన, అభిషేక, వస్త్రాలంకణన, పుష్పం ధారణ, అష్టోత్తరాలు, హారతి, ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ వంటి పూజాది కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని చాటిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్ :** భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండలం తేజపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజక సంఘం సభ్యులతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అండగా ఉంటుంది:



**ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్ ఛార్జ్ జాన్సన్ నాయక్, అనారోగ్యంతో మృతి చెందిన పెంబి మండలంలోని అంకేన గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని జాన్సన్ నాయక్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు బాసర పర్యటన

**ముథోల్ :** బాసర మండలంలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లె నారాయణ్ రావు పటిల్ చేత స్వాగతం అందుకున్నారు. మంత్రి బాసరలో వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించి, త్రిబుల్ ఐటీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం, బాసరలో 30 పడకగదుల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**నిర్మల్ :** నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన పోరాటాన్ని, భూమికోసం భుక్తి కోసం రజకారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన ఆమె స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. తమ జాతితో పాటు అణగారిన వర్గాలకు చెందాల్సిన ప్రతిఫలాలను ప్రభుత్వం చే అందేలా కృషి చేస్తామని రజక సంఘం మామడ మండల అధ్యక్షుడు ఏటి రాజేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లి రాజేశ్వర్, నర్సరాజు, మామడ రవీందర్, పల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్/ శంకరపట్నం/సెప్టెంబర్/10** శంకరపట్నం మండల కేంద్రంలోని నిర్వహించిన తెలంగాణ వీరవనిత రైతాంగ సాయుధ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ,, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కొంగు నడుము చుట్టి చేత కొడవలి పట్టి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగిసి పడేలా చేసిన చాకలి ఐలమ్మకు తెలంగాణ సమాజం రుణపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ,ఎస్సై శేఖర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి నర్సయ్య,బీజేపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,బీజేపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్,సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య,బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్,నాయకులు సముద్రాల సంపత్,రజక సంఘం నియోజకవర్గ ఇన్చార్జి నాంపల్లి శంకరయ్య,మండల ప్రధాన కార్యదర్శి రాసమల్ల శ్రీనివాస్, నాయకులు కల్లేపెల్లి కోటి,దండు కొమురయ్య,దండు సమ్మయ్య, నాంపల్లి రాజేందర్,నేరెళ్ల సంతోష్,పావురాల శ్రీనివాస్,కల్లేపల్లి కిరణ్,రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మరమ్మతులు.... వాహనాల తరలింపు




**అగ్ని ధార గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 10** రామగుండం నియోజకవర్గ పరిధిలోని స్థానిక జిఎం కార్యాలయం నుంచి చౌరస్తా, బి గెస్ట్ హౌస్ చౌరస్తా వరకు విద్యుత్ తీగల (హై టెన్షన్ వైర్లు) మరమత్తు కారణంగా వాహనాలు మరో దారి గుండా తరలింపు చర్యలు చేపట్టినట్లు రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నగరపాలక చౌరస్తా నుంచి మంచిర్యాలకు వెళ్లే భారీ వాహనాలను మల్లింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంచిర్యాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు మిలీనియం క్వార్టర్స్ క్రాస్ నుంచి ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, నగరపాలక చౌరస్తా నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రావాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా లారీలు, భారీ వాహనాలు ఫ్లైఓవర్ కింది నుంచి ఓసిపి కి పోయే దారి గుండా వెళ్లే మేడిపల్లి చౌరస్తా నుంచి హైవే రోడ్డుకు మళ్లించడం జరిగిందన్నారు. కరీంనగర్ నుంచి మంచిర్యాలకు వెళ్లే ద్విచక్ర వాహనాలు, కార్లు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయం నుంచి గంగానగర్ ఫ్లైఓవర్ మీదుగా మంచిర్యాలకు వెళ్లవలసిందిగా వాహనదారులకు సూచించారు.

## జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్ కరీంనగర్** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్ విద్యాధికారి వి. గంగాధర్ , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వి. సత్యవర్ధన్ రావు హాజరై విద్యార్థుల మంచి నడవడి, ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని ఉన్నత చదువులు చదవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి, కృష్ణవేణి, నిత్య, శ్రీనివాస్, ధన్ రాజ్, రాధాకృష్ణ, హేమలత మరియు బల్బీర్ సింగ్, కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఏఐటియుసి లో చేరిన సింగరేణి ఆర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు

- కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన ఏఐటియుసి
- ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు

**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 10** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఏఐటియుసి లో చేరారు. బుధవారం ఏఐటియుసి ఏరియా వర్క్ షాప్ డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి ఆద్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమం లో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం లు పాల్గొని వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు. కొన్ని యూనియన్ లు, మా వ్యతిరేకులు ఏఐటియుసి కార్మికుల కు చేసిన సేవలను ఓర్వలేక మారుపేర్లు, విజిలెన్స్ కేసుల బాధితుల సమస్య ను అడ్డం పెట్టుకొని ఏఐటియుసి ఆఫీస్ ముందు ధర్నాలు చేయించి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వ యూనియన్ లకు వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా నిరంతరం కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఎఐటియుసి లో చేరిన ఉద్యోగులను వారు అభినందించారు. ఏఐటియుసి లో చేరిన వారిలో ఎలక్ట్రీషియన్ లు రవి కుమార్, మాతంగి రాంచందర్, శ్యాంసుందర్, శ్రీనివాస రెడ్డి, రమేశ్, రాజనర్స్, ఫిట్టర్ లు హుస్సేన్ ఇస్మాయిల్, కత్తెరసాల, వెల్డర్ లు సాయి చరణ్, టి.శ్రీనివాస్, జనరల్ అసిస్టెంట్ ఏ.అంజయ్య లు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దొంత సాయన్న, బి.శ్రీరాములు, గుర్రం ప్రభుదాస్, దాసరి అనిల్, ఊరడి అంజయ్య, నక్క రాజాలు, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు తదితరులు పాల్గొన్నారు

## వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాల్సిందే..

వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఐటీ కంపెనీలు ఉద్యోగులను కార్యాలయాలకు రప్పించే పనిలో పడ్డాయి. తాజాగా అందులో టెక్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ కూడా చేరింది. ఉద్యోగులు వచ్చే ఏడాది నుంచి వారంలో కనీసం మూడు రోజులైనా ఆఫీసుకి రావాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు బ్లాగ్‌లో ఓ పోస్టు పెట్టింది. ఈ విధానాన్ని మూడు దశల్లో అమలుచేయనున్నట్లు మైక్రోసాఫ్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ అమీ కోల్‌మాన్ బ్లాగ్‌లో పేర్కొన్నారు. తొలుత వాషింగ్టన్, రెడ్‌మండ్ కంపెనీ ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగులతో దీన్ని మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో ఇదే విధానం అమలవుతుందని వెల్లడించారు. కంపెనీ ప్రధాన కార్యాలయం నుంచి 50 మైళ్ల దూరంలో నివసించే ఉద్యోగులకు 2026 ఫిబ్రవరి చివరి నుంచి ఈ విధానం అమలుకానున్నట్లు వివరించారు. ఈ క్రమంలో అమెరికాలోని మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు కార్యాలయాలకు వచ్చే విషయానికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. మహమ్మారి సమయంలో మొదలైన వర్క్ ఫ్రం హోమ్ కల్చర్ నుంచి దాదాపు అన్ని కంపెనీలు బయటకు వస్తున్నాయి. తమ ఉద్యోగుల్ని తిరిగి ఆఫీసులకు రప్పించేందుకు ఐటీ సంస్థలు అనేక చర్యలు చేపడుతున్నాయి. హెచ్‌సీఎల్, అమెజాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్‌వంటి కంపెనీలు ఇప్పటికే ఉద్యోగులను ఆఫీసుకు వచ్చి పనిచేసేలా ప్రోత్సహిస్తున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్నేహితునికి ఆర్థిక సహాయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామానికి చెందిన కొత్తొల్ల చెన్నయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది విషయం తెలుసుకున్న గుంత కోడూరు గ్రామానికి చెందిన తోటి స్నేహితులు చెన్నయ్య నీ పరామర్శించి 9500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహ లక్ష్మయ్య ప్రభాకర్ ఈశ్వర్ మల్లేష్ పరశురాములు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన కాలూరి రాములు గత వారం రోజుల అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయం స్థానిక బి ఆర్ఎస్ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ 3000 వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం రైతు కమిటీ అధ్యక్షులు గుమకొండా మల్లా రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కాలూరి మలేష్ , బాలయ్య,బాలేష్, మలేష్,కృష్ణ, వీరయా,శ్రీను, చంద్రయ్య, తదితరులు నివాళులర్పిచ్చినారు

## బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

**మార్చాల గ్రామంలో ఘనంగా 40 వ వర్ధంతి వేడుకలు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె ఆశయాలను మన మందరం ముందుకు తీసుకుపోవాలని, ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్పూర్తిని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తాంద్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు,శ్రీను,బాలకృష్ణ, అంజి అనిల్,రాజు,బన్నీ, పవన్, యశ్వంత్, సిద్దు,బాలయ్య,పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఉపాధ్యాయునికి సన్మానం




**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 10** తెలుగు భాషా దినోత్సవం, కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఆర్ ఎఫ్ సి ఎల్ లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఉత్యం సంతోష్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదని, అన్ని భాషలలో కెల్లా తెలుగు భాష తియ్యదని వివరించారు. ఈ సందర్భంగా తెలుగు విభాగపతి ఉత్యం సంతోష్ ను పాఠశాల బృందం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రమేష్, సి–బ్యాచ్ ఇన్చార్జి ప్రశాంతి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ వనజ, తెలుగు ఉపాధ్యాయులు లక్ష్మీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com